క్లుప్తంగా

టీటీడీ చైర్మన్‌కు గద బహూకరణ



కరుణాకరరెడ్డికి గదను బహూకరిస్తున్న విశ్వనాథరెడ్డి

తిరుమల: టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డిని టీటీడీ పాలకమండలి సభ్యుడు విశ్వనాథ రెడ్డి తిరుమలలో ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. అనంతరం ఆయనకు గదను బహూకరించారు.

ప్రమాణ స్వీకారం



శరత్‌చంద్రారెడ్డికి శ్రీవారి చిత్రపటాన్ని అందజేస్తున్న జేఈఓ వీరబ్రహ్మం

తిరుమల: టీటీడీ పాలక మండలి సభ్యుడిగా శరత్‌చంద్రారెడ్డి మంగళవారం తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలో స్వామివారి సన్నిధిలో ఆయన చేత జేఈఓ వీరబ్రహ్మం ప్రమాణ స్వీకారం చేయించారు. స్వామివారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం వీరికి జేఈఓ శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. డెప్యూటీ ఈఓలు లోకనాథం, కస్తూరి పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యస్వామి విగ్రహానికి విరాళాలు

పాకాల: స్థానిక ఆనందగిరి కొండపై వెలసిన శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రమణ్యస్వామి ఆలయ ఆవరణలో నిర్మిస్తున్న 54 అడుగుల సుబ్రమణ్యస్వామి విగ్రహానికి దాతలు విరాళాలను అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి పేర్కొన్నారు. మద్దినాయనపల్లికి చెందిన ప్రతాప్‌రెడ్డి తన తండ్రి మొగరాల రాఘవరెడ్డి జ్ఞాపకార్థం రూ.51,116, రేవూరి దామోదరంశెట్టి తన భార్య రేవూరి రాధాకుమారి జ్ఞాపకార్థం రూ.51,116, స్థానిక భారతంమిట్టలో నివాసం ఉంటున్న తోటపల్లికి చెందిన ఎం.లక్ష్మీదేవి, సుబ్రమణ్యంరెడ్డి రూ.51,166 విరాళాలను అందజేసినట్లు చైర్మన్ పేర్కొన్నారు.

టీటీడీ చైర్మన్‌ను కలిసిన మంత్రి జయరాం



టీటీడీ చైర్మన్‌ను సత్కరిస్తున్న మంత్రి జయరాం

తిరుమల: టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డిని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం మంగళవారం తిరుమలలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం భూమనను సత్కరించారు.

వైద్యపరీక్షలు చేసుకోవడం మన బాధ్యత



వైద్యపరీక్షలు చేసుకుంటున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

పాకాల: శరీరంలో వ్యాధుల నిర్ధారణకు 43 రకాల రక్తపరీక్షలు చేయించుకోవడానికి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అవకాశం కల్పించారని ఎంపీపీ లోకనాథం, జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఎంపీపీ, జెడ్పీటీసీ సహా పలువురు వైద్యపరీక్షలు చేసుకున్నారు. ఎంపీడీఓ ప్రభాకర్, ఎంపీటీసీ శ్యామల, ఈఓపీఆర్డీ మాలతి పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన



వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా ఆరోగ్య పరీక్షల వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. తుడా చైర్మన్, వైఎస్సార్‌సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిపుణులైన వైద్యబృందం 43 రకాల వ్యాధులకు సంబంధించిన ముందస్తు ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. ఎంపీడీఓ వెంకటనారాయణ, పరిపాలనాధికారి పిచ్చిరెడ్డి, ఈఓపీఆర్డీ గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

పారదర్శకంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న జాఫర్ పులి

తిరుపతి కల్చరల్: రాష్ట్రంలో త్వరలో జరగనున్న వక్ఫ్‌బోర్డు ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జాఫర్ పులి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వక్ఫ్‌బోర్డు ఎన్నికల్లో పార్టీలకు తావు లేకుండా చూడాలని కోరారు. ముస్లిం ఐక్య వేదిక నేతలు నిజాముద్దీన్, అబ్బాస్ అలీ, సాధిక్, మౌసినా బేగం, ముంతాజ్ బేగం, జలీనా బేగం పాల్గొన్నారు.

సర్వేపల్లికి ఘన నివాళి



పద్మావతి ఆడిటోరియంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కుమార్

తిరుపతి తుడా: శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ పద్మావతి ఆడిటోరియంలో గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమాన్ని స్విమ్స్ సంచాలకులు ఆర్వీ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. గురు శిష్య పరంపర భావితరాల్లో కొనసాగాలన్నారు. ఆ బాధ్యత నేటి తరం విద్యార్థులపై ఉందన్నారు. డీన్ డాక్టర్ అల్లాడి మోహన్, పద్మావతి మహిళా వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ ముక్తేశ్వరయ్య, డాక్టర్ నాగరాజు, వనజాక్షమ్మ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ పాల్గొన్నారు

రామచంద్రాపురం: స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన యశోవతిని సన్మానించారు. జెడ్పీటీసీ ఢిల్లీరాణి, ఎంఈఓలు మార్కొండయ్య, జయవేలు, సర్పంచ్ గణపతిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంబీయూలో..

చంద్రగిరి: మోహన్‌బాబు యూనివర్సిటీ(ఎంబీయూ)లో గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఎంబీయూ పితామహుడు, రిటైర్డ్ టీచర్ మంచు నారాయణస్వామినాయుడు విగ్రహానికి వీసీ ఆచార్య నాగరాజ రామారావు నివాళులర్పించారు. రిజిస్ట్రార్ సారధి, రవి పాల్గొన్నారు.

చంద్రగిరిలో..

చంద్రగిరి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఎంపీపీ హేమేంద్ర కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ రమేష్‌బాబు, ఎంఈఓ లలితకుమారి, భాస్కర్‌బాబు, కోఆప్షన్ సభ్యుడు ఔరంగజేబు పాల్గొన్నారు.

పాకాలలో..

పాకాల: స్థానిక ఎస్‌వీఎస్ పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లోకనాథం, జెడ్పీటీసీ నంగా పద్మజారెడ్డి ఉపాధ్యాయులను సత్కరించారు. అనంతరం ఎంపీపీ, జెడ్పీటీసీలను ఉపాధ్యాయులు సత్కరించారు. ఎంపీడీఓ ప్రభాకర్, ఎంఈఓ బాబ్జీ, ఎంఈఓ-2 లింగయ్య, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాకాల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను అందజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ మొహిద్దీన్‌బాషా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మారసాని విజయబాబు పాల్గొన్నారు.

సాయిసుధలో..

తిరుపతి రూరల్: తుమ్మలగుంట నలందనగర్‌లోని శ్రీసాయిసుధా హైస్కూల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి ఉపాధ్యాయులను సత్కరించారు. శ్రీకృష్ణుడు, గోపికమ్మల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, వెంకటకృష్ణ, మేనేజర్ పుష్ప పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో..

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను అవార్డులను ప్రదానం చేశారు. జిల్లా స్థాయి అవార్డులకు ఎంపికైన వారిని సత్కరించారు. వైస్ ఎంపీపీ వేముల యశోద, ఎంపీడీఓ వెంకటనారాయణ, ఎంఈఓ దేవరాజులురెడ్డి, జెడ్పీటీసీ రత్నమ్మ, రమణారెడ్డి పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో..

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతిలోని పలు విద్యాసంస్థల్లో గురుపూజోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువులను ఘనంగా సత్కరించారు.



లిటిల్ ఏంజెల్స్‌లో ఉపాధ్యాయులకు సత్కారం



రామచంద్రాపురం: యశోవతికి సన్మానం



మంచు నారాయణస్వామి విగ్రహానికి నివాళి



ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం



పాకాల: ఉపాధ్యాయులతో ఎంపీపీ, జెడ్పీటీసీ



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న డాక్టర్ సుధారాణి



రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో టీచర్‌కు సత్కారం



జయరామిరెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న విద్యార్థులు

దీర్ఘాయుష్మాన్‌భవ!

- మేయర్ శిరీషకు భూమన ఆశీస్సులు



మేయర్ శిరీషను ఆశీర్వదిస్తున్న భూమన



అన్నదానం చేస్తున్న మేయర్ శిరీష

తిరుపతి మంగళం: తిరుపతి కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష పుట్టినరోజు పురస్కరించుకుని తిరుమల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో చల్లంగుండమ్మా అంటూ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి సత్కరించి ఆశీర్వదించారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే భూమన నివాసంలో మేయర్ దంపతులు డాక్టర్లు శిరీష, మునిశేఖర్ కరుణాకరరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన మేయర్ శిరీషను సత్కరించి ఆశీర్వదించారు. మేయర్ శిరీష జన్మదిన వేడుకలను మంగళవారం తాతయ్యగుంట ఆలయ సమీపంలోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం 500మంది పేదలకు మేయర్ శిరీష, కార్పొరేటర్ దొడ్డారెడ్డి ప్రవల్లికా రెడ్డి అన్నదానం చేశారు. కార్యక్రమంలో మేయర్ భర్త డాక్టర్ మునిశేఖర్, కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్‌కే. బాబు, కార్పొరేటర్లు ఆరణి సంధ్య, నరసింహాచ్చారి, కోటూరు ఆంజినేయులు, ఆవుల రాధ, శ్రావణి, ఉమా అజయ్, నేతలు దొడ్డారెడ్డి మునిశేఖర్‌రెడ్డి, రాజేశ్వరి పాల్గొన్నారు.

బాధితులకు ఆపన్న హస్తం

- సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేసిన తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి



చెక్కును అందిస్తున్న మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: పేదల ఆరోగ్య సంరక్షణకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కొనియాడారు. మంగళంకు చెందిన బాధితురాలు హారిక భర్త కిషోర్‌రెడ్డికి రూ.2.10 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం తుమ్మలగుంటలో మోహిత్‌రెడ్డి అందజేశారు. ఆపదలో ఆదుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డికి కిషోర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

గడప గడపలో అపూర్వ స్వాగతం



హర్షిత్‌రెడ్డికి మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు

రామచంద్రాపురం: గడప గడపలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి అపూర్వస్వాగతం లభించింది. మంగళవారం నూతిగుంటపల్లి, దళితవాడ, బీరమాకులపల్లిలో గడప గడపకు మీ హర్షిత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శివార్లలో హర్షిత్‌రెడ్డిపై పూలవర్షం కురిపిస్తూ గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. గడప గడపకు హర్షిత్ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించారు. నూతిగుంటపల్లి దళితవాడలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీ రాణి, ఆర్సీపురం ఇన్‌చార్జి గణపతినాయుడు, సుధాకర్‌రెడ్డి, పార్టీ నేతలు దామోదర్‌రెడ్డి, తాతిరెడ్డి వెంకటరెడ్డి, గిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీలు చంద్రశేఖర్‌రెడ్డి, రాజేష్, మునీంద్ర యాదవ్, సర్పంచ్ గోవర్ధన్, పంచాయతీ కన్వీనర్ సతీష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు భానుకుమార్‌రెడ్డి, దేవరాజులరెడ్డి, పుష్పకాంత్‌రెడ్డి, మురళి, మోహన్, శంకర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

గడప గడపలో సంతోషమే లక్ష్యం



కరపత్రాలను విడుదల చేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

తిరుపతి రూరల్: గడప గడపలో ప్రజలందరి సంతోషమే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. పేరూరు పంచాయతీ పరిధిలోని జనార్దన్ కాలనీలో మంగళవారం గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ప్రతి గడపలో చెవిరెడ్డి లక్ష్మికి మహిళలు మంగళ హారతులు పట్టి ఘనస్వాగతం పలికారు. రానున్న ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆమె కోరారు.

మాస్టర్ ప్లాన్ పనులు వేగవంతం



అధికారులతో సమీక్షిస్తున్న కమిషనర్ హరిత

- కమిషనర్ హరిత

తిరుపతి తుడా: నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణంలో వేగం పెంచాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. మాస్టర్‌ప్లాన్ రోడ్ల పనుల పురోగతి, టీడీఆర్ బాండ్ల పంపిణీపై మంగళవారం తన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలతో మంగళవారం సమీక్షించారు. కమిషనర్ హరిత మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణంలో ఆలస్యం జరుగుతోందని ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుని పనులు వేగవంతం చేయాలన్నారు. కొత్తగా వేస్తున్న రోడ్లకు ఆర్‌డీపీ కూడా సిద్ధం చేసుకోవాలన్నారు. టీడీఆర్ బాండ్లు ఇవ్వని వారికి వెంటనే ఇచ్చే ఏర్పాట్లు చేయాలన్నారు. డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులురెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

కల్యాణ వెంకన్న సేవలో టీటీడీ బోర్డు సభ్యురాలు



స్వామివారి సన్నిధిలో సీతారెడ్డి

చంద్రగిరి: శ్రీనివామంగాపురం కల్యాణ వేంకటేశ్వరున్ని మంగళవారం టీటీడీ బోర్డు సభ్యురాలు గడ్డం సీతారెడ్డి దర్శించుకున్నారు. ఆలయం వద్ద ఆమెకు ఆలయ అధికారులు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేశారు. మిట్టపాళెం ఉప సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, కొటాల పద్మజ, బోడిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత



గీతకు బీమా నగదు ఇస్తున్న అనిల్‌కుమార్

తిరుపతి మంగళం: తిరుపతి 50వ డివిజన్ తిమ్మినాయుడుపాలెంకు చెందిన ఆటోడ్రైవర్ భాస్కర్ మృతిచెందాడు. అతని కుటుంబానికి మంగళవారం ఆ డివిజన్ కార్పొరేటర్ బోకం అనిల్‌కుమార్ వైఎస్సార్ బీమాను భార్య గీతకు రూ.10వేలు అందజేశారు. మిగిలిన రూ.90వేలు వారంలోపు ఆమె ఖాతాలో వేస్తారని కార్పొరేటర్ తెలిపారు. జయచంద్రారెడ్డి, యువరాజు, లోకేష్, వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివసులు పాల్గొన్నారు.

పోలీస్ అధికారులతో జడ్జి సమీక్ష



పోలీస్ అధికారులకు సూచనలిస్తున్న జడ్జి గురునాథ్

తిరుపతి లీగల్: తిరుపతి కోర్టు ఆవరణలో ఈనెల 9న జరగనున్న జాతీయ లోక్‌అదాలత్‌లో క్రిమినల్ కేసుల పరిష్కారంపై తిరుపతి మూడవ అదనపు జిల్లా జడ్జి గురునాథ్ మంగళవారం సాయంత్రం న్యాయమూర్తి చాంబర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమం తిరుపతి మండల న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేటట్లు చూడాలని న్యాయమూర్తి పోలీస్ అధికారులకు సూచించారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జిలు పల్లపోలు కోటేశ్వరరావు, గ్రంధి శ్రీనివాస్, ఇతర న్యాయమూర్తులు, తిరుపతి అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, రేణిగుంట డీఎస్పీ భవ్య, ఈస్ట్ డీఎస్పీ సురేందర్‌రెడ్డి, క్రైమ్ డీఎస్పీ కాటమరాజు, చంద్రగిరి డీఎస్పీ యశ్వంత్ పాల్గొన్నారు.

టౌన్ బ్యాంకులో డిపాజిట్లు చేయండి



టీటీడీ చైర్మన్ కరుణాకరరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న కేతం జయచంద్రారెడ్డి

తిరుమల: తిరుపతి కో-ఆపరేటివ్ బ్యాంక్ అభివృద్ధి కోసం టీటీడీ నిధులను డిపాజిట్ చేయాలని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డిని కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి కోరారు. మంగళవారం తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో ఆయనకు వినతి పత్రం ఇచ్చారు. దీనిపై చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ బ్యాంకు అభివృద్ధిలో త్వరలో టీటీడీ భాగస్వామి అవుతుందని తెలిపారు. బ్యాంకు ఎండీ శివకుమార్‌రెడ్డి, డైరెక్టర్లు జ్యోతి ప్రకాష్, అనిల్ రాయల్, అమర్నాథ్ రెడ్డి, మాకం చంద్రయ్య, నాథమునిరెడ్డి, కాశీం, బ్రహ్మానందరెడ్డి, నాగిరెడ్డి, దొరబాబు, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉనికి కోసమే బీజేపీ నేతల రాద్ధాంతం



గోపాల్‌రెడ్డి

తిరుపతి కల్చరల్: తమ ఉనికిని చాటుకోవడం కోసమే కొందరు బీజేపీ నేతలు రోడ్డెక్కి పసలేని ఆరోపణలతో రాద్ధాంతం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత గోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ధార్మిక సంస్థ టీటీడీని బూచిగా చూపుతూ వీరు నిత్య ఆరోపణలు చేయడం విడ్డూరమని ఆయన పేర్కొన్నారు. కేవలం వారం రోజుల క్రితమే ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి టీటీడీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారని, ఈ నేపథ్యంలో టీటీడీ నిర్ణయాలపై బీజేపీ నేతలు విమర్శలు చేస్తూ ధర్నాలు చేపట్టడం దుర్మార్గపు చర్య అని తెలిపారు. కేవలం విమర్శలు చేస్తూ భక్తులను తప్పుదారి పట్టించాలని చూడడం సరికాదని, విమర్శలు మాని టీటీడీ ప్రతిష్ట కోసం సహకారం అందించాలని ఆయన వారికి హితవు పలికారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



చిన్ని కృష్ణులు, గోపికల వేషధారణలో చిన్నారులు

తిరుపతి ఎడ్యుకేషన్: స్థానిక బైరాగిపట్టెడలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఐపీఎల్ బ్రాంచ్‌లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలు చిన్నికృష్ణుడు, గోపికల వేషధారణలో అందరిని అలరించారు. ప్రిన్సిపల్ అన్నపూర్ణ శ్రీకృష్ణుడి పుట్టుక, ఆయన గొప్పతనాన్ని పిల్లలకు వివరించారు. ముఖ్యఅతిథి ఏజీఎం సురేష్ విద్యార్థులకు జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గురువుల గౌరవాన్ని లోకానికి చాటి చెప్పిన మహనీయుడు సర్వేపల్లి అని తెలిపారు. డీన్ శివరాజు, ఏఓ రవిబాబు, వైస్ ప్రిన్సిపల్ సందీప్ పాల్గొన్నారు.